

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 217 శుక్రవారం 07 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం




## జేఈఈ తరహాలో నీట్

- నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి
- ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షపై సమాలోచనలు : కేంద్రం
- నీట్-యూజీ ఆన్‌లైన్ విధానంలో నిర్వహణపై సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్
- నీట్ యూజీ పరీక్షల నిర్వహణలో సమూల మార్పులకు కేంద్రం సన్నాహాలు

మైనార్టీ మాయలో నామమాత్రంగా

# దిశ

- మహిళల భద్రతపై చట్టసవరణ: సీఎం చంద్రబాబు
- ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభం
- అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు
- మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై సీఎం చర్చ
- ఆస్తుల వేలంతో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం



**అమరావతి**

ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత సహచర మంత్రులతో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ తాగునీటి ఎద్దడిని అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని - మిగతా3లో



## ఆక్వా రంగానికి విద్యుత్ రాయితీ

- ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు ఆమోదం
- కేబినెట్ కీలక నిర్ణయాలివే
- మూడున్నర గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశం
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్--2026కు గ్రీన్ సిగ్నల్

**అమరావతి**

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రాజధాని అమరా వతి నిర్మాణంలో వేగం, పారిశ్రామిక ప్రోత్సాహకాలు తదితర అంశాలు ప్రధాన అజెండాగా ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. అమరావతి నిర్మాణం, పారిశ్రా మికాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కొత్త చట్టాలతో పాటు పెండింగ్ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. విద్యా, వైద్య రంగాలు సహా రహదారి భద్రత, మౌలిక - మిగతా3లో

## రూ.3.25లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధ విమానాలు

- డీల్‌పై భారత్‌కు ప్రపోజల్ పంపిన ఫ్రాన్స్- ఇక్కడే జెట్ల తయారీ!
- రూ. 3.25 లక్షల కోట్ల 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్ ప్రతిపాదన
- మొత్తం 114లో 94 రఫేల్ జెట్లు భారత్‌లోనే తయారీ
- దేశీయ పారిశ్రామిక రంగానికి ఊతం



## జగన్ పర్యటనల్లో అరాచకాలు



- వీడియో విడుదల చేసిన హోం మంత్రి అనిత
- ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా వైఎస్సార్సీపీ బలప్రదర్శనలు
- పరామర్శల పేరిట జగన్ చేసిన బలప్రదర్శన వల్ల ముగ్గురు మృతి
- జగన్ పర్యటనలో అరాచకాల గురించి వీడియో విడుదల చేసిన అనిత

**అమరావతి**

గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అడుగు బయట పెడితే రాష్ట్రంలో విధ్వం సం, అరాచకమే జరుగుతోందని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు. పరామర్శల పేరుతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం, పోలీసుల విధు లకు అడ్డంకులు సృష్టిం చడం, బలప్రద ర్శనలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. - మిగతా3లో



## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్

- విశాఖపై ప్రపంచ దిగ్గజాల చూపు.. విశాఖపై పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి
- నైట్ ఫ్రాంక్ నివేదికలో ముంబయికి ప్రపంచ టాప్-15లో చోటు
- హైదరాబాద్‌కు భారీ ప్రాజెక్టుల వరుస.. విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల అవకాశాలు
- క్లౌడ్, ఏఐతో పెరుగుతున్న డిమాండ్.. భారత్‌కు బలపడుతున్న గ్లోబల్ గుర్తింపు

# పురపోరుకు సిద్ధమవ్వండి

- ఇప్పటికే 13,291 పంచాయతీల ఓటర్ల జాబితా సిద్ధం
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్
- పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష
- గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు




**అమరావతి**

పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాల అందుబాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సామగ్రి, వార్డుల విభజన తదితర వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక పోరులో అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదికను జులై 31 నాటికి సమర్పించాల్సి ఉంది. అయితే మరో నెలరోజులపాటు నివేదిక సమర్పణకు సమయం పొడిగించింది. ఆగస్టు 31 నాటికి ఈ కమిషన్ నివేదిక రానుంది. ఆ తర్వాతే బీసీ రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి రానున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,291 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కొన్ని కోర్టు వ్యాజ్యాలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిపైనా సంబంధిత అధికారులు సమీక్ష సమావేశంలో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా - మిగతా3లో

## రైతుల కోసం కేంద్రం రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం



- పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు పెరగనున్న డిమాండ్
- సీబీజీ ఉత్పత్తిని పది రెట్లు పెంచే లక్ష్యం
- సీబీజీకి ప్రభుత్వం మద్దతుతో స్థిర ధర
- కొత్త బయోగ్యాస్ ప్లాంట్లకు రూ.2 కోట్ల వరకు సాయం

# జగన్ పర్యటనల్లో అరాచకాలు

-మొదటిపేజీ తరువాయి

జగన్ పర్యటనల వల్ల మహిళల భద్రతతో పాటు ప్రజల ఆస్తులకు, చిరు వ్యాపారుల జీవనోపాధికి రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను భయపెడుతూ, విధులు నిర్వహించే పోలీసులను సైతం బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. ఇప్పటివరకు జగన్ చేసిన పర్యటనల వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం తప్ప ప్రజలకు ఒరిగిన ఉపయోగమేమీ లేదని స్పష్టం చేశారు. జగన్ పర్యటనల్లో జరిగిన అరాచకాలకు సంబంధించిన వివిధ వీడియో ఆధారాలను మీడియా వేదికగా మంత్రి అనిత విడుదల చేశారు. గొడ్డలి పార్టీ అధినేత ప్రవర్తన భస్మాసురుడిని తలపిస్తోందని హోం మంత్రి అనిత ధ్వజమెత్తారు. భస్మాసురుడు వరం ఇచ్చిన శివుడి నెత్తిన చెయ్యి పెట్టాలనుకున్న రీతిలో ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్నే గొడ్డలి పార్టీ అధినేత కోరుకున్నాడని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్, వైఎస్సార్సీపీ విన్యాసాలు చూసి దేశం సిగ్గుపడుతుందని ఆమె ఆక్షేపించారు. జగన్ చుట్టూ ఉంది జన్ జీలు ఎంత మంత్రం కాదని వాళ్లంతా గాంజాలే అని ఎద్దేవా చేశారు.



### రైతులను బౌన్సర్లతో కొట్టించడమే కాకుండా

ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, జగన్ మాత్రం విధ్వంసం, అరాచకాలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. పరామర్శల పేరుతో జగన్ జరిపిన పర్యటనల్లో సామాన్యులను ఇబ్బందులకు గురి చేసి, వారి ఆస్తులను ధ్వంసం చేశారని ఆరోపించారు. గుంటూరు మిర్చి యార్డు పర్యటనలో రైతులను బౌన్సర్లతో కొట్టించడమే కాకుండా, వైఎస్సార్సీపీ నాయకులు మిర్చి టిక్కీలను దొంగిలించారని విమర్శించారు. సొంత బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ వ్యవహరించిన తీరును గమనించి, తల్లిదండ్రులు తమ పిల్లలను వైఎస్సార్సీపీ కార్యక్రమాలకు పంపవద్దని హోంమంత్రి అనిత హితవు పలికారు.

"గొడ్డలి పార్టీ అధినేత పరామర్శల పేరిట బలప్రదర్శన చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా బలప్రదర్శన చేస్తున్నారు. పరామర్శల పేరిట జగన్ చేసిన బలప్రదర్శన వల్ల ముగ్గురు చనిపోయారు. బలప్రదర్శనలు చేయడం వల్ల రోడ్లపై గంటలపాటు ట్రాఫిక్ అవుతుంది. దీనివల్ల పబ్లిక్‌కు ఉపయోగపడే ఒక్క మంచి పని జరిగిందా. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అడుగు బయటపెడితే విధ్వంసం, అరాచకమే.

బలప్రదర్శనలు చేస్తూ, ప్రజలకు ఏం సందేశం ఇస్తారు జగన్ గొడ్డలి పార్టీ నేతలు బాధ్యతాయుతమైన విమర్శలు చేయాలి. బెట్టింగ్‌లో నష్టపోయి మరణించిన వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారు. ఒక వ్యక్తి జగన్ కారు కింద పడితే, పట్టించుకోకుండా వెళ్లిపోయారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జగన్ పరామర్శలో మహిళలపై దాడి చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నేతలు పోలీసులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. బాధితులను కాకుండా, నిందితులను జగన్ పరామర్శిస్తున్నారు." ఇవ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జగన్ పరామర్శలో మహిళలపై దాడి చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నేతలు పోలీసులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. బాధితులను కాకుండా, నిందితులను జగన్ పరామర్శిస్తున్నారు."

# బియ్యం బదులు నాసిరకం జొన్నలు

## ఏమిస్తే అదే తీసుకోవాలంటూ బెదిరింపులు

అనంతపురం జిల్లాలో పౌరసరఫరాల సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న జొన్నలపై కార్డుదారుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆగస్టు కోటాగా చౌక బియ్యం బదులు కార్డుకు 3 కిలోల జొన్నలు అందిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా 3 కిలోల జొన్నలు శుభ్రం చేస్తే కిలో వరకు వ్యర్థాలు, పుల్లలు, పొట్టు, చిన్నరాళ్లు వస్తుండటంపై కార్డుదారుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. చౌక ధరల దుకాణాలకు సరఫరా కాకముందే నాణ్యంగా లేవని ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌ఛార్జులు మొర పెట్టుకున్నా పై అధికారులు వినని దుస్థితి నెలకొన్నట్లు ఆరోపణలున్నాయి.



### ఏది ఇస్తే అదే తీసుకోవాలి

'నేను చెబుతున్నా చౌక ధరల దుకాణాలకు జొన్నలు సరఫరా చేయాల్సిందే' అని ఓ అధికారి గద్దించడంతో చేసేది లేక గోదాముల ఇన్‌ఛార్జులు ఆ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ వ్యర్థాలతో ఉన్న వాటిని చూసి తీసుకునేందుకు కార్డుదారులు ముందుకు రావడం లేదని, ఏమిస్తే అవి తీసుకోవాల్సిందేనని కొందరు బెదిరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని 1,645 చౌక ధరల దుకాణాల పరిధిలో 6,81,705 రేషన్ కార్డులు ఉండగా ఈ నెల కోటాకు సంబంధించి బియ్యంతో పాటు జొన్నలు సరఫరా చేశారు. కార్డుకు 3 కిలోల చొప్పున 2,045 మెట్రిక్ టన్నులు అవసరం. ఇప్పటికే 1,709 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. 3 కిలోలకు కిలో చొప్పున వ్యర్థాలు పోతుండగా ఆ ప్రకారమే అందించి చేతులు దులుపుకోవడం గమనార్హం.

### బియ్యం స్థానంలో జొన్నలు

సత్యసాయి జిల్లాలో 1347 చౌకదుకాణాలున్నాయి 587742 రేషన్ కార్డులున్నాయి. ఇక్కడ మాత్రం బియ్యం స్థానంలో జొన్నలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా. ఇప్పటికీ సరఫరా కాలేదు. దీనిపై పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు రమేశ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా విషయం తన దృష్టికి రాలేదన్నారు. జొన్నలు జిల్లాలోని రైతుల వద్ద కొనుగోలు చేసి చౌక దుకాణాలకు సరఫరా చేశామని ఆయన తెలిపారు. పై అధికారులు స్పందించి నాణ్యమైనవి అందించాలని రేషన్? కార్డుదారులు కోరుతున్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి భరోసా

## ప్లాస్టిక్‌కు చెక్ పెడుతూ నీమ్ టాయ్స్ స్టార్టప్

పిల్లల చేతిలో ప్లాస్టిక్ బొమ్మ. వారి నవ్వుల వెనక దాగున్న అనారోగ్య ముప్పు. ఈ ఆలోచనే ఆ యువకుడిలో విప్లవాత్మక మార్పునకు బీజం వేసింది. ప్లాస్టిక్ విష సంస్కృతికి చెక్ పెడుతూ వేపచెట్టులోని ఔషధ గుణాలు, ఆధునిక సాంకేతికతను జోడించి చిన్నారుల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాడు. నీమ్స్ టాయ్స్ పేరుతో రకరకాల బొమ్మలు తయారు చేస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నాడు. అంతేకాదు స్థానిక మహిళలకు ఉపాధి కల్పిస్తూ నేడు ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్న యంగ్ ఇన్నోవేటర్ స్టాలిన్ సక్సెస్ స్టోరీ ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

ప్రముఖుల ప్రశంసలు

ప్రస్తుతం మార్కెట్లో దొరికే ప్లాస్టిక్ బొమ్మలు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో హానికరం. ఈ సమస్యకు పరిష్కారంగా, ఔషధ గుణాలున్న వేప కలపతో ఎలాంటి రసాయనాలు వాడకుండా నీమ్‌టాయ్స్ పేరుతో సరికొత్త ట్రెండ్ సృష్టించాడు ఈ యువకుడు. పర్యావరణ పరిరక్షణ, స్థానిక మహిళలకు ఉపాధి లక్ష్యంగా వేప కలపతో 100 రకాలకు పైగా బొమ్మలు తయారుచేస్తూ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు.

స్టాలిన్ పఠాన్ స్వస్థలం రాజధాని అమరావతిలోని రాయపూడి. తిరువనంతపురం ఏరోనాటికల్ కాలేజీలో ఎంటెక్ పూర్తి చేసిన స్టాలిన్ అక్కడే అధ్యాపకుడిగా పని చేశాడు. విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యేందుకు బొమ్మలు తయారుచేసి పాఠాలు బోధించేవాడు. ఈ క్రమంలో నీమ్స్ ఆలోచన చేశాడు. అంతకుముందు కొన్ని రాకెట్ బొమ్మలు తయారుచేసి ప్రత్యక్షంగా విజయవాడలోని దుకాణాల్లో పరోక్షంగా అమెజాన్ ద్వారా విక్రయించాడు. అక్కడ మంచి డిమాండ్ రావడంతో అంకుర సంస్థని స్థాపించాలని అనుకున్నాడు.



బొమ్మల వాడకంలో పిల్లలకు గాయాలు కాకుండా ఉండేలా అత్యాధునిక మెషిన్లు, రౌటర్ సాంకేతికతతో బొమ్మల అంచులను నున్నగా మారుస్తున్నాడు. ఈ వినూత్న ఆలోచనకు ఉన్నత స్థాయి గుర్తింపు, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఈ స్టార్టప్‌ను అభినందించింది. ప్రతిష్టాత్మకమైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రదర్శనలో నీమ్‌టాయ్స్ ప్రత్యేక గుర్తింపు పొందింది. వీటి మార్కెటింగ్ కోసం స్టాలిన్ వినూత్నంగా ముందుకెళ్తున్నారు. సోషల్ మీడియాలో ఆకట్టుకునే వీడియోలు పెట్టి కస్టమర్లకు దగ్గరవుతున్నాడు. అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలల్లో ఎడ్యుకేషనల్ స్టెంటాయ్స్ విభాగంలోకి ఈ బొమ్మలను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాడు.

### 100 మందికి ఉపాధే లక్ష్యం

ఇటీవల విజయవాడలో జరిగిన హస్తకళా ప్రదర్శనలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్టాలిన్ ప్రతిభను ప్రశంసించారు. పర్యావరణ అనుకూల వ్యాపార శైలిని ప్రత్యేకంగా అభినందించారు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్‌తో కలిసి పాఠశాల విద్యార్థుల ద్వారా వేప మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాడు స్టాలిన్. బొమ్మల తయారీకి ఉపయోగించే ప్రతి వేప చెట్టుకు బదులుగా 3 కొత్త మొక్కలను నాటాలనే సంకల్పాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతం 10 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తోన్న స్టాలిన్ ఆ సంఖ్యని 100కి చేర్చడమే లక్ష్యమంటున్నాడు. అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్‌తో కలిసి పాఠశాల విద్యార్థుల ద్వారా వేప మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. బొమ్మల తయారీకి ఉపయోగించే ప్రతి వేప చెట్టుకు బదులుగా 3 కొత్త మొక్కలను నాటాలనే సంకల్పాన్ని అమలు చేస్తున్నారు. స్థానిక వనరులతో ప్రపంచ స్థాయి నాణ్యత గల ఉత్పత్తులను తయారు చేయవచ్చని నిరూపించటం ద్వారా అమరావతి నుంచి ఒక ఆదర్శవంతమైన పారిశ్రామికవేత్తగా స్టాలిన్ పఠాన్ నిలిచారు? ప్రతి వేప చెట్టుకు బదులుగా 3 కొత్త మొక్కలను నాటాలనే సంకల్పాన్ని అమలు చేస్తున్నారు. స్థానిక వనరులతో ప్రపంచ స్థాయి నాణ్యత గల ఉత్పత్తులను తయారు చేయవచ్చని నిరూపించటం ద్వారా అమరావతి నుంచి ఒక ఆదర్శవంతమైన పారిశ్రామికవేత్తగా స్టాలిన్ పఠాన్ నిలిచారు.

## పురపోరుకు సిద్ధమవ్వండి

-మొదటిపేజీ తరువాయి

అందుకు అంతా సిద్ధంగా ఉండేలా యంత్రాంగాన్ని సమాయత్తం కావాలని ఎన్నికల సంఘం సూచించింది.

### ప్రతిబంధకాలు

ఇదిలా ఉండగా మరోవైపు రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలన్నిటికీ ఒకేసారి ఎన్నికల నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్న చట్టం నంబరు-5ను ఉపసంహరించుకునే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఇందుకోసం న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాయి. చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పెండింగ్‌లోని కేసుల పరిష్కారానికి ఉపసంహరణే సరైన పరిష్కారమని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయ తీలకూ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల కారణంగా 2021మార్చిలో వంద చోట్లే ఎన్నికలు నిర్వహించారు.

## వైఎస్సార్సీపీ హయాంలో నామమాత్రంగా 'దిశ'

-మొదటిపేజీ తరువాయి

మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎక్కడికక్కడ ఆస్తులను వేలం వేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ ఫంక్షనింగ్ డిసెంబర్ లేదా జనవరిలో ప్రారంభమవుతుందని సీఎం వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభ ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ సెంటిమెంటల్‌గా ఓన్ చేసుకున్నారని, అక్కడ సముద్రం మీదుగా విమానాలు వచ్చి రన్ వేపై దిగడం ప్రయాణికులకు ఒక గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు.

### హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడంపై సీఎం ఆగ్రహం

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో నిన్న (బుధవారం) అడవి పందులు పొలాల్ని నాశనం చేసిన తరహాలో గొడ్డలి పార్టీ శ్రేణులు వ్యవహరించారని సీఎం ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్ట గొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్రపటాలు పగలకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని, ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లు మందు తాగించి తరలిస్తున్నారని, గంజాయి బ్యాచ్‌ని జెన్-జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందన్నారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు.

### అంతకంటే పెద్దదిగా అమరావతి ఐ-వీల్

ఆక్వా రైతులకు ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే తేడా లేకుండా రూ.11 వందల కోట్ల విద్యుత్ రాయితీలు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామనే అసూయతోనే వైఎస్సార్సీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుల్ని న్యాయస్థానాలు కొట్టేసి చివాట్లు పెడుతున్నా బుద్ధి మార్చుకోవట్లేదన్నారు. ఈనెల 13న సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. దుబాయ్ ఐ-వీల్ 250 మీటర్ల ఎత్తులో ప్రపంచంలో పెద్దదిగా ఉందని, అమరావతి ఐ-వీల్ అంతకంటే పెద్దదిగా ఉండాలన్నారు. మంత్రి నారాయణ రాజధాని నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభించిన తర్వాత అదే రహదారిపై సీఎం ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకూ ప్రయాణిస్తారని, అక్కడే ఎమ్మెల్యే క్వార్టర్ల తాళాలను ముఖ్యమంత్రికి అప్పగిస్తామని చెప్పారు. దసరా పండుగ నాటికి మంత్రుల విల్లాల నిర్మాణం కూడా పూర్తవుతుందని నారాయణ తెలిపారు. మంత్రుల విల్లాల కేటాయింపు బాధ్యతను సాధారణ పరిపాలనా శాఖ (జీఏడీ)కి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల కేటాయింపును అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి అప్పగిస్తామని నారాయణ వెల్లడించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన '2047 వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఆక్వా రంగానికి విద్యుత్ రాయితీ

-మొదటిపేజీ తరువాయి

వసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం 34 పైగా అజెండా అంశాలకు ఆమోదం తెలినట్లు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. పారిశ్రామిక విప్లవం కోసం ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ యాక్ట్--



2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాలకు ఆమోదం తెలిపారు. పరిపాలనా, చట్టపరమైన సంస్కరణలలో భాగంగా ఏపీ దిశా బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి కొత్త కఠిన చట్టాలను తీసుకురావాలని నిర్ణయించారు. పారిశ్రామిక వేగానికి బల్క్‌డ్రగ్ పార్క్ కోసం హుడ్కో నుంచి 680 కోట్ల రూపాయల రుణం, ఆక్వా రంగానికి యూనిట్‌కు రూపాయిన్నర విద్యుత్ రాయితీని కొనసాగించనున్నారు. అర్బన్? డెవలప్‌మెంట్? అథారిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు మున్సిపల్ భూముల లీజు గడువును 25ఏళ్లకు పైగా పెంచేలా చట్టసవరణలకు ఆమోదం తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 34 అజెండా అంశాలకు పచ్చజెండా ఊపింది. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ యాక్ట్--2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాలను ఆమోదించింది. ఏపీ దిశా బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి, కొత్త కఠిన చట్టాలను తీసుకురావాలని నిర్ణయించింది. విశాఖ వెలంపేట మురికివాడ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. - కొలుసు పార్థసారథి, సమాచార శాఖ మంత్రి

### స్లమ్ పేదలకు ఇళ్లు

రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్ పనులను వేయి కోట్ల రూపాయలతో ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించి రుణం సమీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు అదనపు డిజైన్ల వ్యయాన్ని 206 కోట్లకు పెంచుతూ సవరించిన అనుమతులు మంజూరు చేశారు. రైతుల యాన్యుటీ చెల్లింపుల కోసం తీసుకున్న 300 కోట్ల రుణానికి, 'అమరావతి ఐ' ప్రాజెక్టు రీ-టెండర్లకు పచ్చజెండా ఊపారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాదాన్ని 122 కోట్ల రూపాయల పరిహారంతో శాశ్వతంగా పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ బాధితులకు ఎకరాకు 12 లక్షల 44వేల రూపాయల పరిహారం, విశాఖ వెలంపేట స్లమ్ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఘాట్‌ల అభివృద్ధికి నిధులు: పాదచారుల భద్రతా పాలసీ-2026 అమల్లోకి తెస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాలు- 2027 ఘాట్‌ల అభివృద్ధికి 210 కోట్ల రూపాయలు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యా వ్యవస్థ విస్తరణలో భాగంగా ఆర్?వీఎస్?, ప్రగతి ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది. క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఘాట్‌ల అభివృద్ధికి నిధులు: పాదచారుల భద్రతా పాలసీ-2026 అమల్లోకి తెస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాలు- 2027 ఘాట్‌ల అభివృద్ధికి 210 కోట్ల రూపాయలు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యా వ్యవస్థ విస్తరణలో భాగంగా ఆర్?వీఎస్?, ప్రగతి ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది.

## రైతు కోసం మాట కాదు -చేతల్లో చూపిస్తున్న కూటమి ప్రభుత్వం

-వేముల మండలంలో ఇక ప్రతి చెరువుకూ కృష్ణా జలాలు

-ప్రతి రైతు పొలానికి సాగునీరు



వేముల కదిలించే వార్త ఆగస్టు 6

కరువు పరిస్థితులు ఉన్నా రైతు కళ్లలో కన్నీళ్లు రాకూడదన్న లక్ష్యంతో పులివెందుల టీడీపీ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి) , తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, సీనియర్ నాయకులు పేర్ల శేషారెడ్డి ల నిరంతర పర్యవేక్షణతో వేముల మండలంలోని చెరువులన్నింటినీ నీటితో నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.గతంలో నీటి కోసం ఎదురుచూపులుఇప్పుడు చెరువుల్లో కృష్ణా జలాల పరవళ్లు! వేముల చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేయడం రైతులకు కొత్త భరోసా,రైతు పొలంలో పచ్చదనం కనిపించాలి.రైతు ఇంట్లో సంతోషం వెల్లివిరియాలివేముల మండలం సస్యశ్యామలం కావాలి,అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం,రైతు పక్షాన నిలబడేది టీడీపీ రైతుకు నీరు అందించేది కూటమి ప్రభుత్వంమాట ఇచ్చాం నీరు తెస్తాం!చెప్పాం. చేసి చూపించాము,

## శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు

-ఆలయ అభివృద్ధికి సహకరించండి

-ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 6

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్ర మాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా ఫలకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ మండల ప్రెసిడెంట్ గా యుగంధర్ రెడ్డి



సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 6

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ సింహాద్రిపురం మండల అధ్యక్షుడిగా 'కొత్త రెడ్డి యుగంధర్ రెడ్డి' నియమితులయ్యారు. సంఘం 'జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు' ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు జిల్లా నాయకత్వం తెలిపింది. గురువారం కడప జిల్లా అధ్యక్షుడు 'మేకల ముని యాదవ్ ' చేతుల మీదుగా యుగంధర్ రెడ్డి తన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కొత్త రెడ్డి యుగంధర్ రెడ్డీ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరి వ్యక్తిగత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాపాడటమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, మానవ హక్కుల ఉల్లంఘనలపై రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ, జిల్లా నాయకత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్, సభ్యులు, పాల్గొన్నారు.

## పుట్టే కోనమ్మ తిరునాళ్లకు తులసి రెడ్డికి ఆహ్వానం.



వేముల కదిలించే వార్త ఆగస్టు 6 పులివెందుల నియోజవర్గం వేముల మండలం, కొత్తపల్లి గ్రామంలో ఆదివారం పుట్టకోనమ్మ తిరుణాల అంగరంగ వైభవంగా జరుగుతుంది . ఈ తిరుణాలకు రావలసిందిగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్టకోనమ్మ భక్తులు చందా భాస్కర్ రెడ్డి,నాగరాజు ఆహ్వానించారు.వారి ఆహ్వానానికి తులసి రెడ్డి అంగీకరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఐచర్ రమణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నేరుగా ప్రవేశాలు




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

పులివెందుల మండల పరిధిలోని బెస్తవారిపల్లె గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులు నేరుగా ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపాల్ సి. నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు.?పాఠశాలలో 5వ తరగతి,6వ తరగతి,9వ తరగతులలో కొన్ని రాజు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ (MPC) మరియు బైపీసీ (BiPC) గ్రూపులలో కూడా కొన్ని రాజు సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తి ఉన్న అర్హులైన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్‌ను నేరుగా కలిసి ప్రవేశం పొందవచ్చని సూచించారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం.

-ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

తల్లిపాల వారోత్సవాలు పులివెందుల ప్రాజెక్టు పరిధిలోని పెద్ద రంగాపురం సచివాలయం కు సంబంధించి మార్కెట్ యార్డ్ అంగన్వాడి సెంటర్లో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ



కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సి డి పి ఓ మేడం మా భూన్ని మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి రాజ్యలక్ష్మి ఏఎన్ఎం గోవిలమ్మ ఆశ వర్కర్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. తల్లిపాల విశిష్టత గురించి ఆర్యూర్ ఇవ్వడం చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. శిశువులకు తల్లిపాలివ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడానికి అంగన్‌వాడీలు, వైద్య సిబ్బంది మరియు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో ర్యాలీలు, అవగాహన సదస్సులు, నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల సౌకర్యార్థం గ్రామాలే వద్దనే 'ప్రత్యేక క్యాంప్'లు నిర్వహించాలి

-వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో వివిధ కారణాల రీత్యా నోటీసులు పొందిన ఓటర్ల సౌకర్యార్థం, విచారణను గ్రామాల స్థాయిలోనే పూర్తి చేసి వివరాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో మొత్తం 309 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వందకి పైగా నోటీసులు వచ్చిన కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిపారు. నోటీసులు పొందిన ఓటర్లు ఆధారాలు సమర్పించడానికి ప్రతిసారీ మండల కార్యాలయాలకు రావడం వల్ల రవాణా ఇబ్బందులు, ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు మరియు రోజువారీ కూలీలు మండల ఆఫీసుల చుట్టూ తిరగడం తీవ్ర ప్రతిబంధకంగా మారిందన్నారు.కావున, ఓటర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 100కి పైగా నోటీసులు వచ్చిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామాల్లోనే సంబంధిత ఏ ఈ ఆర్ ఓ మరియు బి ఎల్ ఓ ల ఆధ్వర్యంలో ఒక నిర్దిష్టమైన రోజున 'ప్రత్యేక క్యాంప్' నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులే నేరుగా గ్రామాల వద్దకు వచ్చి ఓటర్ల నుండి పత్రాలను సేకరించి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యాలయంలో పులివెందుల టౌన్ ప్రెసిడెంట్ హాల్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కడియాల లక్ష్మీ



నారాయణ,మాజీ నూర్ బాషా సంఘం అధ్యక్షుడు ఓ.రసూల్ పులివెందుల నియోజకవర్గం ఐ .టి వింగ్ శివప్రసాద్,కొంగనపల్లిమురళి,మున్సిపాలిటీ మాజీ కో ఆప్షనల్ దాసరి చంద్రమౌళి, జిల్లా జనరల్ సెక్రెటరీ తోటం శెట్టి హరి కృష్ణ, వెంగల్ రాయుడు,తొండూరు మండలం నాయకులు శ్రీను, సింహాద్రిపురం మండలం నాయకులు రుషి, ఈశ్వయ్య,భాస్కర్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు

## శిల్పారామంలో స్టాల్స్ కేటాయింపుకు దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

పులివెందులలోని శిల్పారామంలో ఖాళీగా ఉన్న స్టాల్స్‌ను అర్హులైన హస్తకళాకారులు, చేనేత కార్మికులకు కేటాయించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి బి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచేనేత,హస్తకళల ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో పాటు, కళాకారులకు నిలకడైన ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ ఈ నిర్ణయం తీసుకుందని ఆయన పేర్కొన్నారు.స్టాల్స్ కు?దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు నకలు, ప్రభుత్వం జారీ చేసిన ఆర్టిసన్ / వీవర్ గుర్తింపు కార్డు,?తయారు చేసే ఉత్పత్తుల వివరాలు లేదా నమూనాలు (Samples),మొబైల్ నంబర్ తో పరిపాలనాధికారి, శిల్పారామం, పులివెందుల, వైఎస్సార్ కడప జిల్లా.ఫోన్ నంబర్: 8886652010 సంప్రదించాల న్నారు.అందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, సొసైటీ నిబంధనల మేరకు 'మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత' లేదా మెరిట్ ఆధారంగా స్టాల్స్ కేటాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.



## విద్యార్థి పై దాడి చేసిన టీచర్ పై చర్యలు తీసుకోవాలి

-విద్యార్థిని చావబాది స్పృహ కోల్పోయేలా చేసిన సైన్స్ టీచర్ జావిద్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి,

- ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు దినేష్




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

వైయస్సార్ జిల్లా చక్రాయపేట మండలం గండి గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయుడే ఒక విద్యార్థిని చావబాది స్పృహ కోల్పోయేలా చేయడం అత్యంత దారుణం.ఏడవ తరగతి చదువుతున్న అఖిలానందన్ అనే విద్యార్థిని సైన్స్ టీచర్ జావిద్ తీవ్రంగా కొట్టడంతో అతడు స్పృహ కోల్పోయినట్లు సమాచారం. ఒకవేళ ఆ విద్యార్థికి ఏదైనా అపాయం జరిగి ఉంటే దానికి బాధ్యత ఎవరు వహించేవారు? విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు ఉపాధ్యాయులకు ఎవరు ఇచ్చారు? పాఠాలు చెప్పాల్సిన చేతులు పిల్లలను చావబాదడానికేనా?ఈ సందర్భంగా ఐ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ మాట్లాడుతూ, "ఒక చిన్నారి స్పృహ కోల్పోయి పడిపోయిన తర్వాత కూడా అతని పరిస్థితిని పట్టించుకోకుండా వదిలేసి వెళ్లిపోవడం ఉపాధ్యాయ వృత్తికే మచ్చ. పిల్లల పట్ల కనీస మానవత్వం లేని వ్యక్తులు విద్యా సంస్థల్లో కొనసాగడానికి అర్హులు కారని" అన్నారు.విద్యార్థి స్పృహ కోల్పోయిన తర్వాత తోటి విద్యార్థులే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? పాఠశాల యాజమాన్యం ఏమి చేస్తోంది? విద్యార్థి ఆరోగ్యం కంటే సంస్థ పరువు ముఖ్యమైందా? జరిగిన ఘటనను కప్పిపుచ్చేందుకు రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూడటం మరింత సిగ్గుచేటు. ఒక చిన్నారి బాధకు ధర కట్టాలని చూస్తున్నారా? డబ్బు ఇచ్చి నేరాన్ని తుడిచేయగలమని అనుకుంటున్నారా?ఒక విద్యార్థి స్పృహ కోల్పోయే స్థాయిలో కొట్టడం కేవలం క్రమశిక్షణ చర్య కాదు, అది తీవ్రమైన నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యం. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రేపు మరొక విద్యార్థి ప్రాణానికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తుంది.కాబట్టి జిల్లా కలెక్టర్, గురుకుల విద్యాసంస్థల అధికారులు వెంటనే స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి. విద్యార్థిపై దాడి చేసిన సైన్స్ టీచర్ జావిద్‌ను తక్షణమే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే ఘటనను దాచిపెట్టేందుకు లేదా రాజీ చేయించేందుకు ప్రయత్నించిన వారిపైనా చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిని కాపాడే ప్రయత్నం జరిగితే ఏ ఐ ఎస్ పి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

-- సిదిగే దినేష్

AISP కడప జిల్లా అధ్యక్షులు

# డీఎస్సీ అభ్యర్థులకు సంఘీభావంగా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మద్దతు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలి ఆదేశాల మేరకు, కడప జిల్లా అధ్యక్షులు వైఎస్ అవినాష్ రెడ్డిలి అధ్యక్షతన పులివెందుల మినీ సచివాలయం వద్ద డీఎస్సీ అక్రమాలకు నిరసనగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు వైఎస్సార్‌సీపీ ఎస్సీ దళిత విభాగం ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ శ్రీ కాళ్ళ భాస్కర్, పులివెందుల తాలూకా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగ్రహారం రవిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి, ప్రకాశం, కె వెంకట కుమార్, అంబకపల్లి అంజి,వెంకటస్వామి, ముమ్మే మహేష్, కిషోర్, ప్రతాప్, సుమిత్ర, ముత్తుకూరు గంగులయ్య, యోహాన్, పుల్లయ్య, సురేష్, శేఖర్,మరియు అంబేద్కర్‌వాదులు కలిసి పులివెందుల ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్న లిడా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డిలి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడి నుంచి భారీ ర్యాలీగా దీక్షా స్థలానికి చేరుకుని, డీఎస్సీ అభ్యర్థులకు సంఘీభావం ప్రకటిస్తూ పూర్తి మద్దతు తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా, న్యాయబద్ధంగా డీఎస్సీ నియామకాలు చేపట్టి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే దిగువ నేలటూరు జగనన్న కాలనీలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం

## -పేదల ఇళ్ల స్థలాల భూమిని కాపాడాలి

## -సిపిఐ బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ హెచ్చరిక



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 6

మండలంలోని దిగువ నేలటూరు గ్రామ జగనన్న కాలనీలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ, అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత బాధాకరమని సిపిఐ బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దిగువ నేలటూరు జగనన్న కాలనీలో ఇప్పటికే సుమారు 70 మంది పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిందని, అలాగే రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) కూడా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఆ భూమి ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమి అని తెలిసి కూడా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు.

### పేదల భవిష్యత్తుకు భంగం:

ప్రత్యేకించి దిగువ నేలటూరు ఎస్సీ కాలనీకి చెందిన పేద కుటుంబాలు ప్రస్తుతం నివాసముంటున్న ప్రాంతం వర్షాకాలంలో నీటి ఊటలు వచ్చి ఇళ్లు దెబ్బతినే ప్రమాదంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఆ పేదలకు నివాస స్థలాలు కేటాయించాలన్నా అందుబాటులో ఉన్న ప్రధాన ప్రభుత్వ భూమి ఇదొక్కటేనని వివరించారు. అలాంటి భూమిని సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఇతర అవసరాలకు కేటాయించడం సమంజసం కాదన్నారు.

### అనుమానాలకు తావిస్తున్న అధికారుల తీరు

స్థానిక ప్రజలు పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా, నిర్మాణ పనులను నిలిపివేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వ భూమిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా సంబంధిత శాఖల అనుమతులు, పారదర్శకత తప్పనిసరి అని తెలిపారు.

### ఆందోళనలు ఉధృతం చేస్తాం

ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన

బాధ్యత రెవెన్యూ శాఖపైనే ఉందన్న ఆయన, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్మాణాన్ని అడ్డుకోకపోతే, గ్రామీణ ప్రజలను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు.

# డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

## -ఆగస్టు 11 వరకు నమోదు.. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ




వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 6 :వేంపల్లె లోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాల నమోదు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు.కళాశాలలో బీఎస్సీ (రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, గణిత శాస్త్రం), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఏ (చరిత్ర) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, తాజా కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో కళాశాల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ ఫీజు జనరల్ అభ్యర్థులకు రూ.400, బీసీలకు రూ.300, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.200గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆదివారం రోజున కూడా నమోదు సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9885181110, 9494554324, 9491947599 నంబర్లను సంప్రదించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ కోరారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి.. కూటమికి అండగా నిలవండి

## -దిరశవంచ పంచాయతీలో టిడిపి పిలుపు!



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 6

మైదుకూరు నియోజకవర్గం శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దిశా నిర్దేశంలో, భాస్కర్ అన్న సూచనలతో దిరశవంచ పంచాయతీ బూత్ నెంబర్ 265 పరిధిలో పాణ్యం రామాంజనేయులు పాణ్యం బుజ్జయ్య, చేపట్టిన ఇంటింటి ప్రచారం విశేష ప్రజాదరణతో అత్యంత వైభవంగా సాగింది.

ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటి తలుపూ తట్టి, ప్రజలతో మమేకమవుతూ టిడిపి ప్రభుత్వ కూటమి సాధించిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన సవివరంగా తెలియజేశారు.

### హామీల అమలులో మాట తప్పని మడమ తిప్పని నాయకులు!

ఈ సందర్భంగా పాణ్యం రామాంజనేయులు, బుజ్జయ్య మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ మన ప్రియతమ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మన నియోజకవర్గ రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రాత్రింబవళ్ళు శ్రమిస్తున్నారు. చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమానికి పీఠం వేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదే! అని స్పష్టం చేశారు.

### ప్రజా ప్రభుత్వానికి బాసటగా నిలుద్దాం!

ఇది కేవలం పాలన మాత్రమే కాదు... ప్రజల అవసరాలు తీర్చే నిజమైన ప్రజా క్షేమ ప్రభుత్వమని, రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి పథంలో పయనించాలంటే ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి కొండంత అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం

## - గిడ్డంగివారిపల్లి, హరిజనవాడ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 6:

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వేంపల్లి మండలంలోని గిడ్డంగివారిపల్లి, హరిజనవాడ అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల వల్ల శిశువుకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహారం, శిశు సంరక్షణపై ఐసీడీఎస్ అధికారులు అవగాహన కల్పించారు.గిడ్డంగివారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ సుభద్ర మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువుకు సంపూర్ణ పోషకాహారం, వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత, సహాయకురాలు వరలక్ష్మి, ఆశా కార్యకర్త నాగేశ్వరి పాల్గొని తల్లులకు పలు సూచనలు చేశారు.హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, మల్లీశ్వరి, ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్త జయమ్మ పాల్గొన్నారు. తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడం శిశు ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు. అధికారులు తల్లిపాలను ప్రోత్సహిస్తూ ప్రతి తల్లి శిశువుకు సహజ ఆహారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

# బీసీలకు నిజమైన అండ కాంగ్రెస్‌దే: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

## -టీడీపీ, వైసీపీ బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నాయంటూ విమర్శ

## -స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా నిధులు, విధులు, అధికారాలు బదలాయించాలని డిమాండ్



వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 6 : బీసీల సంక్షేమం, సాధికారత కోసం చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, టీడీపీ, వైసీపీలు బీసీలపై కేవలం కపట ప్రేమను ప్రదర్శిస్తున్నాయని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.1970 జూలై 23న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 1793 జారీ చేసిందని గుర్తుచేశారు. ఆ సమయంలో టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలే లేవని, చంద్రబాబు రాజకీయాల్లోకి రాలేదని, జగన్ కూడా జన్మించలేదని వ్యాఖ్యానించారు. ఆ రిజర్వేషన్ల ద్వారా లక్షలాది మంది బీసీలు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు.1993లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, దీంతో లక్షలాది మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా ఎదిగారని చెప్పారు. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను ప్రారంభించి బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించిందన్నారు.కాంగ్రెస్ పాలనలోనే బీసీ కమిషన్, బీసీ కార్పొరేషన్, బీసీ డైరెక్టరేట్‌తో పాటు వివిధ బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సెంటర్లు, గొర్రెల బీమా పథకం వంటి కార్యక్రమాలు అమలు చేశారని పేర్కొన్నారు. బీసీలకు తామే నిజమైన ఛాంపియన్లమని టీడీపీ, వైసీపీలు చెప్పుకోవడం హాస్యాస్పదమని, "ఎద్దు ఈడుస్తూ ఉంటే పిడుదు ఒగిరించినట్లు" వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు.

### స్థానిక ప్రభుత్వాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధంగా నిధులు, విధులు, అధికారాలు బదలాయించకుండా ప్రత్యక్ష ఎన్నికలు పెట్టినా, పరోక్ష ఎన్నికలు నిర్వహించినా ప్రయోజనం ఉండదని తులసి రెడ్డి అన్నారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులు, పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలకు రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలకు సంబంధించిన అధికారాలను పూర్తిగా బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అప్పుడే స్థానిక ప్రభుత్వాలు స్వయం ప్రతిపత్తితో సమర్థంగా పనిచేయగలవని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

## -కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి పిలుపు

## -చక్రాయపేట కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా దశరథ రాయల్‌కు నియామక పత్రం అందజేత



చక్రాయపేట(కదిలించే వార్త)ఆగస్టు 6 :

మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.నాగులగట్టుపల్లెలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్తో కలిసి, మండల శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యువత, రైతులు, మహిళలు, శ్రామికులు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆ పథకాలపై ప్రతి కార్యకర్త ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చక్రాయపేట కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షుడిగా దశరథ రాయల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం కార్యకర్తలతో కలిసి యూనియన్ బ్యాంకు మేనేజర్‌ను కలిసి పీఎం ఈజీపీ రుణాల మంజూరులో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులకు తక్కువ రుణం మంజూరు చేసి అధిక మొత్తంలో కంతులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవి యాదవ్, రంగారెడ్డి, దశరథ రాయల్తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌కే వ్యాలీ విద్యార్థులకు జాతీయ స్థాయిలో యోగా ధృవీకరణ

## -ఆయుష్ మంత్రిత్వ శాఖ పరీక్షలో 8 మంది విజయం.. ఆర్‌కే వ్యాలీ నుంచి ఐదుగురు ఎంపిక




వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 6: రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) విద్యార్థులు జాతీయ స్థాయిలో మరో విశేష విజయాన్ని సొంతం చేసుకున్నారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని యోగ సర్టిఫికేషన్ బోర్డు నిర్వహించిన 'యోగ వెల్‌నెస్ ఇన్‌స్ట్రక్టర్' ధృవీకరణ పరీక్షలో ఆర్జీయూకేటీకి చెందిన 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.ఈ పరీక్షలో ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌కు చెందిన ఐదుగురు, ఒంగోలు క్యాంపస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు యోగా వెల్‌నెస్ ఇన్‌స్ట్రక్టర్ ధృవీకరణ పొందారు. ఆర్‌కే వ్యాలీ 'యోగా అండ్ వెల్‌నెస్' విభాగం ఆధ్వర్యంలో యోగా అధ్యాపకుడు సోమేపల్లి అశోక్ అందించిన ప్రత్యేక శిక్షణ విద్యార్థుల విజయానికి దోహదపడింది.ఆర్‌కే వ్యాలీ నుంచి భూమా నాగ పవన్, భూమిరెడ్డి సారథి, మోచర్ల వర్ష (సీఎస్ఈ), పూజారి రెడ్డి భారతి (ఈసీఈ), జుటూరు ప్రవల్లిక (సివిల్ ఇంజినీరింగ్) విజయం సాధించారు. ఒంగోలు క్యాంపస్ నుంచి షేక్ సిద్ధ సాయిబాబా (సివిల్ ఇంజినీరింగ్), కడవకల్లు సాయికుమార్ (సీఎస్ఈ), కుసుమంచి శ్రీ హర్షల్ (ఈసీఈ) ధృవీకరణ పొందారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్, డీన్ ఆఫ్ అకాడెమిక్స్ డి. రమేశ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్ విజేతలను అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ అందించిన యోగా అధ్యాపకుడు సోమేపల్లి అశోక్, యోగా అండ్ వెల్‌నెస్ విభాగం సిబ్బందిని విశ్వవిద్యాలయ యాజమాన్యం అభినందించింది.

# పుట్టకోనమ్మ తిరునాళ్లకు డాక్టర్ తులసి రెడ్డికి ఆహ్వానం

## - కొత్తపల్లి భక్తుల ఆహ్వానం స్వీకరించిన కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 6 :

వేముల మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం జరగనున్న శ్రీ పుట్టకోనమ్మ తిరునాళ్లకు రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని ఆలయ భక్తులు ఆహ్వానించారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్టకోనమ్మ భక్తులు చందా భాస్కర్ రెడ్డి, నాగరాజు గురువారం తులసి రెడ్డిని కలిసి తిరునాళ్లకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. వారి ఆహ్వానాన్ని డాక్టర్ తులసి రెడ్డి సాదరంగా స్వీకరించి తిరునాళ్లకు హాజరవుతానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.పుట్టకోనమ్మ తిరునాళ్లను ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుండగా, ఈసారి కూడా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అవగాహన

### -క్షేత్రస్థాయి ఎల్ నినో ప్రభావం






సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 06:

ఎల్ నినో వల్ల ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించేందుకు కేవీకే ఊటుకూరు, పులివెందుల వ్యవసాయ కళాశాల మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా సింహాద్రిపురం మండలంలోని సుంకేసుల, దిద్దికుంట గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి.వర్షాలు లేక తేమ కొరతతో పంట వాడిపోవడం,ఆకు పేను, జాసిడ్స్ మరియు కాయ తొలిచే పురుగు (హెలికోవర్పా) ఆశించడం,?జాసిడ్స్,అఫిడ్స్,తెల్ల దోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి మీద అవగాహనా కల్పించారు.తక్కువ కాలవ్యవధిలో పండే కంది,కొర్ర,మినుము,ఉలవ వంటి పంటలు మరియు అంతర పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతి 3 మీటర్లకు కన్జర్వేషన్ ఫర్రో తీయడం,మల్చింగ్ మరియు బిందు సేద్యం పాటించాలన్నారు.పూత,కాయ నిలుపుదల కోసం 2% యూరియా లేదా 1% 13:0:45 ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేయాలని వేరుశనగ,పత్తి, నిమ్మ మరియు అరటి పంటలలో ఆశించే పురుగులు,తెగుళ్ల నివారణకు తగిన పురుగుమందులు,పసుపు/ఫెరోమోన్ బోన్లు మరియు జీవ నియంత్రణ కారకాలను ఉపయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.కృష్ణప్రియ, డా.మానస,ఎంఏఓ మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు మరియు 100 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్రాన్ని కోరిన వైయస్సార్ సిపి ఎంపీ లు



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

గిరిజనుల విద్య, ఉద్యోగ, ఉపాధి హక్కులకు భంగం కలగకుండా, జీవో నెం.3 స్థానంలో చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ వ్యవస్థను అమలు చేయడంతో పాటు అవసరమైన చట్ట సవరణలు చేపట్టాలని కేంద్ర హోంమంత్రి అమిత్ ని వైఎస్సార్‌సీపీ ఎంపీలు కలిసి కోరారు.ఈ మేరకు అరకు ఎంపీ డా. గుమ్మ తనూజ రాణి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు, లోక్‌సభ సభ్యులు పి.వి. మిథున్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి, మద్దిల గురుమూర్తి కలిసి కేంద్ర హోంమంత్రికి వినతిపత్రం సమర్పించారు.గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షిస్తూ, వారికి న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి

### -వైకాపా పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలి న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు అని యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. పులివెందుల ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ డిఎస్సి నియామకాల్లో అక్రమాలు జరగడంతో అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి పై ప్రభుత్వం దృష్టి సాధించాలని కోరారు..

## గండి గురుకుల పాఠశాలలో దారుణం..?

### -7వ తరగతి విద్యార్థిని చితకబాదిన సైన్స్ టీచర్ అంటూ ఆరోపణలు

### -తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయిన బాలుడు.. రూ.5 వేలతో రాజీకి ప్రయత్నించారంటూ తల్లిదండ్రుల ఆవేదన



చక్రాయపేట(కదిలించే వార్త)ఆగస్టు 6:

వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలం గండి గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఏడవ తరగతి చదువుతున్న అఖిలానందన్ అనే విద్యార్థిని సైన్స్ ఉపాధ్యాయుడు జావిద్ తీవ్రంగా కొట్టాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.విద్యార్థి శరీరంపై తీవ్ర గాయాలు, దెబ్బల మచ్చలు ఏర్పడినట్లు ఫోటోలు సూచిస్తున్నాయి. దెబ్బలు తాళలేక బాలుడు స్పృహ కోల్పోయినప్పటికీ, వెంటనే వైద్య చికిత్స అందించకుండా ఉపాధ్యాయుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనను గమనించిన తోటి విద్యార్థులు వెంటనే బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు పాఠశాలకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం బాలుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, "తప్పు జరిగింది... క్షమించండి" అంటూ గురుకుల పాఠశాల సిబ్బంది రూ.5 వేల నగదు ఇచ్చి విషయం రాజీ చేసుకునే ప్రయత్నం చేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్‌కే వ్యాలీ విద్యార్థులకు రూ.7 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు

### -గ్రిడ్‌లెక్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 9 మంది ఎంపిక



వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 6 :

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)--ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మరోసారి సత్తా చాటారు. గ్రిడ్‌లెక్స్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన నియామక ప్రక్రియలో ఆర్‌కే వ్యాలీకి చెందిన 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి సంస్థ వార్షిక రూ.7 లక్షల (7 ఎల్‌పీఏ) వేతన ప్యాకేజీని ప్రకటించింది.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ ఐటీ, కోర్ కంపెనీలను క్యాంపస్‌కు తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్, డీన్ అకాడెమిక్స్ రమేష్ డౌండ్కర్ ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎన్. సత్యానందరామ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ఎస్. సుందర్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థుల విజయానికి సహకరించిన అధ్యాపకులు, కెరీర్ డెవలప్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ (సీడీపీసీ), ఐటీ--ఇన్‌ఫ్రా, హాస్టల్, మెస్, పరిపాలనా విభాగాల సిబ్బందిని విశ్వవిద్యాలయ యాజమాన్యం అభినందించింది.

## పులివెందుల తాలూకా ఉద్యోగుల సంక్షేమానికి సహకరించండి

### - ఏపీ ఎన్జీవో అధ్యక్షునికి జగన్నాథ రెడ్డి వినతి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 6

పులివెందుల తాలూకా ఉద్యోగుల సంక్షేమానికి మరియు వారి సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ కి పులివెందుల ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు గజ్జల జగన్నాథరెడ్డి కోరారు. గురువారం విజయవాడ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ భవనం నందు రాష్ట్ర అధ్యక్షుల అలపర్తి విద్యాసాగర్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ డివి రమణతో పులివెందుల తాలూకా ప్రెసిడెంట్ గజ్జల జగన్నాథ రెడ్డి మరియు రాష్ట్ర పట్టు పరిశ్రమ ఉద్యోగుల సంగం జనరల్ సెక్రటరీ విజయ్ కుమార్, ట్రెజరర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఏపీ ఎన్జీవో భవనం నందు విద్యాసాగర్ ని మర్యాదపూర్వకంగా కలసి పులివెందుల తాలూకా ఉద్యోగుల సంక్షేమం మరియు వారి వినతులను రాష్ట్ర అధ్యక్షులకు సవివరంగా తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ఉద్యోగులకు శ్రేయస్సు కోసం అనునిత్యం పోరాటం చేసే ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగరకి మరియు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డివి రమణకి పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్ గజ్జల జగన్నాథ్ రెడ్డి గారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసిన BWJA ప్రధాన కార్యదర్శి పత్తి సురేష్ గుప్తా



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 6

రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను బ్రహ్మంగారిమఠం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (BWJA) ప్రధాన కార్యదర్శి పత్తి సురేష్ గుప్తా గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రాంతీయ ఆరోగ్య సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోక పెండింగ్‌లో ఉన్న ఆయుష్ (ఊఖూం) ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.వంద పడకల ఆసుపత్రి, యోగా కేంద్రం ఏర్పాటుకు వినతి:ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠానికి ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు, పర్యాటకులు వస్తుంటారని పత్తి సురేష్ మంత్రికి వివరించారు. స్థానిక ప్రజలతో పాటు భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (ూఎజ) 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ంజూఅతీఙఖుశ్రీ కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో ప్రజల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా ఒక 'యోగ కేంద్రాన్ని' ఏర్పాటు చేయాలని కోరారు.

## మైదుకూరు ప్రజల సంక్షేమమే ధ్యేయం

### -రూ. 52.21 లక్షల CMRF చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు కదిలించే వార్త ఆగస్టు 6 మైదుకూరు నియోజకవర్గానికి చెందిన 50 మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా లబ్ధి చేకూరింది. గురువారం ప్రొద్దుటూరులోని క్యాంపు కార్యాలయంలో మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా మొత్తం ?52,21,810/- విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్యం తీసుకోలేకపోతున్న పేద కుటుంబాలకు జవీ=ఖీ కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. మైదుకూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్షేమ నిధి అందించిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదానంతో పలువురికి చూపు

### -మరణానంతరం కూడా సేవ చేసిన రామసుబ్బయ్య.. మానవతను చాటిన కుమారుడు నామా రమేష్



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 6:

మరణానంతరం కూడా పలువురి జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నత సేవగా నిలిచే నేత్రదానం చేసి వేంపల్లెకు చెందిన నామా రామసుబ్బయ్య (75) కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. వేంపల్లెలోని కడప రోడ్డులో నివాసం ఉంటున్న రామసుబ్బయ్య గురువారం మృతి చెందారు.తండ్రి మరణించిన అనంతరం కుమారుడు నామా రమేష్ మానవతా దృక్పథంతో నేత్రదానం చేయాలని నిర్ణయించి, కడపలోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఆసుపత్రి వైద్య బృందం వెంటనే వేంపల్లెకు చేరుకుని రామసుబ్బయ్య నేత్రాలను సేకరించింది.ఈ నేత్రాల ద్వారా చూపు కోల్పోయిన వారికి కంటి చూపు ప్రసాదించే అవకాశం కలిగింది. అత్యంత విషాద సమయంలోనూ సమాజానికి ఉపయోగపడే నిర్ణయం తీసుకున్న నామా రమేష్ కుటుంబ సభ్యుల సేవాభావాన్ని స్థానికులు అభినందించారు."నేత్రదానం మహాదానం" అనే సందేశాన్ని ఆచరణలో చూపించిన రామసుబ్బయ్య కుటుంబం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిందని పలువురు ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంపొందించుకుని ఈ మహోన్నత సేవలో భాగస్వాములు కావాలని వైద్యులు, స్థానికులు పిలుపునిచ్చారు.

# కమల్ అమృత్ వాణి-219



వివేకపూర్వకం కార్యం సర్వదా సుఖదాయకమ్।
ఆవేశకృతచేష్టానాంపశ్చాత్తాపఃఫలం ధ్రువమ్॥ తాత్పర్యం.

ఆలోచించి తీసుకున్న నిర్ణయం జీవితాన్ని సురక్షితంగా నడిపిస్తుంది. ఆవేశంలో చేసిన పని తరచుగా పశ్చాత్తాపాన్ని మిగులుస్తుంది. వివేకం మనిషికి సరైన మార్గాన్ని చూపే దిక్సూచి.

సహనం నిర్ణయాలను పరిపక్వం చేస్తుంది. ప్రతి అడుగు ముందుచూపుతో వేయాలి. తొందరపాటు కంటే వివేకం శ్రేష్ఠమైనది. సరైన నిర్ణయం విజయాన్ని దగ్గర చేస్తుంది. వివేకమే జీవన విజయానికి శాశ్వత మార్గదర్శి.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# జేబి శ్రీనివాస్ ను టిడిపి ఇన్చార్జ్ పరామర్శించిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి రూరల్ కదిలించే వార్త ఆగస్టు 6

తిరుపతి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ జేబి శ్రీనివాస్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం సాయంత్రం పరామర్శించారు. జేబి శ్రీనివాస్ ఇంటిపై వైసీపీ గుండాల దాడి విషయం తెలుసుకుని జేబీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరామర్శించారు. దాడి జరిగిన తీరును జేబిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. జేబి ఇంటిపై వైసీపీ దాడి చేయడం భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిల ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. జేబి శ్రీనివాస్ ఇంటిపై వైసీపీ దాడిని ఎమ్మెల్యే ఖండించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతి ప్రశాంతతకు భంగం కలిగించాలని వైసీపీ నాయకులు చూస్తున్నారు. ఇప్పటికే భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలను ప్రజలు తిరస్కరించారని ఆయన చెప్పారు. కడప సంస్కృతిని తిరిగి తేవాలని చూస్తున్న అబ్బాకొడుకులకు రాజకీయ సమాధి ప్రజలు కడుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ శ్రీధర్ వర్మ, గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, జనసేన నాయకులు రాజా రెడ్డి, హరి శంకర్, సుభాషిణి, ఆముదాల వెంకటేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల సమావేశం




కడప ఆగస్టు 6 కదిలించే వార్త

కడప నగరం శంకరాపురం బిజెపి మండల సమావేశం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల పవన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల కు సంబంధించిన శంకరాపురంలో అన్ని మండల కమిటీలు బూత్ కమిటీలతో మాట్లాడి దిశా నిర్దేశ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కిరణ్, ఉపాధ్యక్షులు గజ్జల రామకృష్ణారెడ్డి బిజెపి నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం పంపిణీ టిడిపి నాయకులు మధు

కడప ఆగస్టు 6 కదిలించే వార్త

సమాజం పట్ల సేవా భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని వారికి తోచిన పేదలకు సహాయం చేస్తే మంచిది టిడిపి సీనియర్ నాయకులు మామిళ్లపల్లె మాజీ సర్పంచ్ 17వ డివిజన్ నాయకులు నంద్యాల మధుసూదన్ యాదవ్ వెల్లడించారు. గురువారం వారి తండ్రి నంద్యాల ఎరుకలయ్య జ్ఞాపకార్థం పలువురికి సీఎంఆర్ పల్లెలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు ప్రతి ఒక్కరు ముందు ఉండాలని ఆయన వివరించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పెద్ద కొండయ్య, నాగార్జున, నరసింహ, రాధాకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



# విషసర్పాల కాటుకు ఎంతమంది బలి కావాలి?

**-అధికారుల ఆలంకృతి పాలనకు 'నాగిశెట్టిపల్లె' నిదర్శనం**

**-పూర్తయిన భవనం సిద్ధంగా ఉన్నా.. పాముల మధ్యే పాలనా?**

**-కరెంట్, నీళ్ల సాకులతో ప్రాణాలతో చెలగాటం!**



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 6

ప్రజాపాలనను పల్లె ముంగిటకే తెచ్చామని గంభీర ఉపన్యాసాలు దంచికొట్టే అధికారుల నిర్లక్ష్యానికి కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లె సచివాలయమే సజీవ సాక్ష్యం! పాముల పుట్టగా మారిన పాత భవనంలో ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వర్తిస్తుంటే.. లక్షల ప్రజాధనంతో నిర్మించిన నూతన భవనం అధికారుల అసమర్థతకు గు గుర్తుగా వెక్కిరిస్తోంది.

**విధి నిర్వహణ కాదు.. మృత్యువుతో పోరాటం!**

సచివాలయానికి వెళ్లడమంటే ఉద్యోగులకు, ప్రజలకు విధి నిర్వహణ కాదు.. సాక్షాత్తు మృత్యువుతో పోరాటమే! పాత భవనం చుట్టూ పెరిగిన పొదలు, శిథిలావస్థకు చేరిన గదులు విషసర్పాలకు నిలయంగా మారాయి. గతంలో విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగిపైకి ఏకంగా త్రాచుపాము పడటంతో అక్కడున్న వారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. త్రుటిలో ప్రాణాపాయం తప్పినా, ఆ భయం నుంచి సిబ్బంది ఇప్పటికీ తేరుకోలేకపోతున్నారు. సచివాలయంలోకి అడుగుపెట్టాలంటేనే కాలు వణుకుతోందని, సేవలు పొందడానికి వచ్చే గ్రామీణులు భయంతో ఉలిక్కిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూపాయలు వెచ్చించి భవనం కడితే సరిపోయిందా? ఈ నిత్య నరకం నుంచి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం నిర్మించిన నూతన సచివాలయ భవనం అన్ని రకాలుగా పూర్తయినా, నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. "విద్యుత్ సదుపాయం లేదు.. తాగునీటి వసతి లేదు" అంటూ చిల్లర సాకులు చెబుతూ నూతన భవనంలోకి మారకుండా కాలయాపన చేస్తున్నారు. చిన్నపాటి లైను వేయించడం, నీటి కనెక్షన్ ఇప్పించడం కలెక్టర్, డివిజనల్ అధికారులకు ఐదు నిమిషాల పని కాదా? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**నిరుపయోగం.. అసాంఘిక కార్యకలాపాలకు నిలయం!**

ఒకవైపు నూతన భవనం సిద్ధంగా ఉన్నా ఉపయోగించకపోవడంతో, రాత్రి వేళల్లో అది ఆకతాయిల తాగుబోతుల అడ్డాగా మారుతోంది. లక్షల రూపాయల ప్రజాధనం కాస్తా దుమ్ము కొట్టుకపోతుంటే చూస్తూ ఊరుకోవడం విడ్డూరంగా ఉంది.

**ప్రమాదం జరిగితే బాధ్యులెవరు?**

రేపు ఏదైనా విషసర్పం కాటు వేసి ఉద్యోగి లేదా సామాన్య పౌరుడు ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత వహించేది ఎవరు? సాకులు చెబుతున్న ఉద్యోగులా? కనీస పర్యవేక్షణ లేని పంచాయతీరాజ్ అధికారులా? ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిద్రమత్తు వదిలి, యుద్ధ ప్రాతిపదికన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించి సచివాలయాన్ని నూతన భవనంలోకి తరలించాలి. లేనిపక్షంలో మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాగిశెట్టిపల్లె ప్రజలు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు.




# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ సమరభేరి

**-మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి:**

**-రాష్ట్రంలో విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం**

**-మాజీ చైర్మన్ వరప్రసాద్**




పులివెందుల కదిలించే వార్త

ఆగస్టు 6 రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, నిరుద్యోగులు మరియు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పులివెందులలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో విద్యార్థులను మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, డీఎస్సీలో మోసపోయిన విద్యార్థులు రోడ్డున పడ్డారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ అని, డీఎస్సీపై జరిగిన మోసానికి మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. వైకాపా అధ్యక్షుడు జగద్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వైకాపా ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైయస్ మదనమోహన్ రెడ్డి హాజరై రిలే నిరాహార దీక్ష



చేస్తున్న విద్యార్థులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ అధ్యక్షత వహించి విద్యార్థులను, నాయకులను, వక్తలను, పేరుపేరునా పిలిచి వారితో డిఎస్సి పై జరిగిన మోసాల గురించి మాట్లాడించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ డీఎస్సీ ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటానుఅడ్డం పెట్టుకుని ఉద్యోగాలు అమ్ముకొని ర్యాంకులు సాధించిన వారికి మోసం చేశారన్నారు. కూటమి పాలనలో రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 26 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని కూటమి నాయకులు ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. నిరుద్యోగులకు మోసం చేసి, విద్యార్థులకు మోసం చేసి, మహిళలకు మోసం చేసి, అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసి ఇంటింటికి వెళ్లి ఏమి అభివృద్ధి చేశారని చెప్తున్నారు అన్నారు. మీరు ఇంటింటికి వెళ్లినప్పుడు ఏమి చేయలేకపోయామని కూటమి నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అంతకుముందుగా ముఖ్యంగా పాల్గొన్న వైయస్ మదన్ మోహన్ రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శశికాంత్ రెడ్డి, బాబు రెడ్డి, భయపరెడ్డి, సాంబశివరెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, సా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అంబకపల్లి నారాయణస్వామి, ఫైర్ రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఆర్టీసీ జయరాములు, అంజన్నప్ప, కడియాల లక్ష్మీనారాయణ, కొంగనపల్లె మురళి, చైర్మన్ బ్యాటరీలప్రసాద్, బాబయ్య, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి. పి., షుగర్ లాంటి దీర్ఘ వ్యాధుల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు చేయాలి...

**-జిల్లా సేవాస్తంబ్ అధ్యక్షులు దాసరి సుధాకర్.**

కడప ఆగస్టు 6 కదిలించే వార్త

కడప టౌన్ పరిధిలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఎక్కువ మంది బీపీ షుగర్ దీర్ఘ వ్యాధులతో బాధపడుచున్నారని డిఆర్ఓ మల్లికార్జున కి ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ వినతి పత్రం అందజేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్ హాస్పిటల్ పట్టణమునకు దూరముగా వున్న కారణముగ వారు రిమ్స్ కు వెళ్లలేక . పట్టణ పరిధిలో వున్న ప్రైవేట్ హాస్పిటల్ లను ఆశ్రయించి హాస్పిటల్ ఫీజులు, బ్లడ్ టెస్టులు టాబ్లెట్స్ కు గాను ఎక్కువ వ్యయం చెల్లిస్తున్నారు. వాళ్ళ నిమిత్తం ఒక ప్రత్యేక ప్రభుత్వ హాస్పిటలు కడప కలెక్టరేట్ లో గాని పాత రిమ్స్ లో గాని ఏర్పాటు చేసి బి. పి. షుగర్ వున్నా ప్రభుత్వ ఉద్యోగులకు చికిత్స అందించి రక్త పరీక్ష లు మాత్రలు ఉచితంగ ఇవ్వాలని కోరారు. దీనివలన ఉద్యోగుల మెడికల్ రియింబుర్స్?స్మెంట్ కొంత శాతము ప్రభుత్వం నకు తగ్గుతుందని ఈ మేరకు డి ఆర్ ఓ కి తెలియజేసినారు. డిఆర్ఓ సానుకూలముగా స్పందించి, సదరు విన్నపమును కడప రిమ్స్ సూపరింటెండెంట్ కి తదుపరి చర్యల నిమిత్తము పంపడం జరిగినదన్నారు.



# జిల్లా వ్యాప్తంగా.. పలు గ్రామాల్లో 'స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్'

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 06 :

జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత చట్టాలపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఈ 'స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్' నిర్వహించారు. సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళల రక్షణ, బాల్యవివాహాల నిర్మూలన వంటి అంశాలపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులోని ప్రధాన అంశాలు : సైబర్ మోసాలపై అప్రమత్తత : పెరుగుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. ఓటీపీ (ఓటీపీ) వివరాలను ఇతరులతో పంచుకోకూడదు. రహదారి నిబంధనల పాటింపు : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. పరిమితికి మించిన వేగంతో (ఓవర్ స్పీడ్) వాహనాలు నడపరాదు. అత్యవసర నంబర్లు ఠ యాప్‌ల వినియోగం : మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం 'స్త్రీ రక్ష', 'శక్తి' యాప్‌లను ఉపయోగించాలి. అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలి. పిల్లల సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ వినియోగించుకోవాలి. బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టే 'పోక్సో' (పోక్సో) చట్టంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. అసాంఘిక కార్యకలాపాలపై హెచ్చరికలు : గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు. జూదం, మట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి విక్రయాలు వంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయి (రౌడీషీట్లు నమోదు చేస్తారు). యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు హితవు పలికారు.



# వైసీపీ రిలే దీక్షలను ప్రజలు పట్టించుకోవడం లేదు... ఎమ్మెల్యే దగ్గుపాటి

-రుద్రంపేటలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం
- చంద్రబాబు నగర్ లో 35 ఏళ్లుగా ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం
- కోటి 44 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన దగ్గుపాటి
- మెగా డీఎస్సీ, లిక్కర్ స్కామ్ తో పాటు ఏదైనా చర్చించడానికి సిద్ధమన్న దగ్గుపాటి





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 06 :

వైసిపి చేస్తున్న రిలే నిరాహార దీక్షలను ఎవరు పట్టించుకోవడంలేదని.. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం రుద్రంపేట పంచాయతీ చంద్రబాబునగర్ లో ఆయన ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికారు. చంద్రబాబునగర్ లో ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. చంద్రబాబు నగర్ లో 35 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డుకు పరిష్కారం చూపించారు. నూతనంగా కోటి 44లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు. దీనిపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్తుంటే విశేష స్పందన వస్తోందన్నారు. మా కార్యకర్తలు ఎక్కడికి వెళ్లినా ప్రజలు మంచి స్వాగతం పలుకుతున్నారని...ఇదే మా పని తీరుకి అద్దం పడుతోందని దగ్గుపాటి అన్నారు. ఒక రుద్రంపేట పంచాయతీలోనే ఈ రెండేళ్లలో 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కనీసం ఇక్కడ ఒక చిన్న అభివృద్ధి కూడా జరగలేదన్నారు. కేవలం చిన్న చిన్న కారణాలవల్ల ఇన్నేళ్లుగా రోడ్డును అలాగే పెండింగ్ లో ఉంచారన్నారు. తామ అధికారంలోకి



వచ్చిన తర్వాతనే దానికి పరిష్కారం చూపించామన్నారు. దీనివలన ఎంతోమంది ప్రజలకు ఉపయోగ చేకూరిందని తెలిపారు. మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగకపోయినా వైసిపి నాయకులు రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. అసలు వీరిని ఎవరు పట్టించుకునే లేదని కేవలం అందులో గొడ్డలి పార్టీ కార్యకర్తలు మాత్రమే పాల్గొంటున్నారని విమర్శలు చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఒకేసారి 16,347 ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేశారని గుర్తు చేశారు. గతంలో ఉపాధ్యాయులను బాత్రూంల వద్ద వైన్ షాపుల వద్ద ఉంచి అవమానించిన జగన్ కు, ఉపాధ్యాయ వృత్తిని గౌరవిస్తున్న నారా లోకేష్ గారికి చాలా తేడా ఉందన్నారు. 10వ తరగతి పరీక్ష పేపర్లు ఎత్తుకెళ్లిన వ్యక్తి జగన్ అయితే.. మొదటి నుంచి క్రమశిక్షణగా పెరిగి స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన వ్యక్తి నారా లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో జరిగిన మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. వైసీపీ నాయకులు కేవలం ఉనికి కోసమే ఈరోజు రోడ్ల మీదికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి తిరస్కరణకు గురైన వారు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. వారు ఎన్ని కుట్రలు చేసినా.. మేము వెనక్కు తగ్గేదే లేదని ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్లు ఉంటాయని.. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీపై సిబిఐ విచారణ కోరుతున్న వైసిపి నాయకులు గతంలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు వస్తే ఎందుకు అడ్డుకున్నారని నిలదీశారు. మెగా డీఎస్సీ తో పాటు లిక్కర్ కుంభకోణం ఇలా ఏ అంశం పైన అయినా చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కోనంకి భక్తవత్సలం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, మార్కెట్ డైరెక్టర్ బోయపాటి బాలప్ప, యూనిట్ ఇన్చార్జిలు కదిరప్ప, వెంకటరాముడు, ఆది, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి నాయకులు కుమార్ నాయుడు, కొత్తకోట ఖాసీం, నాగభూషణం, ఎస్ఎం భాష, దబ్బర నవీన్ కుమార్, పెద్దన్న, బిజెపి నాయకుడు గణేష్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సి.ఐ దేవానంద్ ... రిటైర్డ్ RSI రామకృష్ణల మధ్య జరిగిన వివాదం పట్ల ఇరువర్గాలపై కేసులు నమోదు

### -కొనసాగుతోన్న డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ ... తదనుగుణంగా క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 06 :

అనంతపురంలో సి.ఐ దేవానంద్ మరియు రిటైర్డ్ ఆర్ ఎస్ ఐ రామకృష్ణ కుటుంబాల మధ్య జరిగిన వివాదంకు సంబంధించి ఇరువైపులా కేసులు నమోదు చేశామని నాల్గవ పట్టణ సి.ఐ ఏ.పి మస్తాన్ తెలియజేశారు ప్రస్తుతం సదరు పరస్పర వివాదాల కేసులకు సంబంధించి డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ కొనసాగుతోందన్నారు. తదనుగుణంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హిందూపురం లోని ITI కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది.




హిందూపురం, కదిలించే వార్త, ఆగస్టు 06 :హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ. నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, ప్రభుత్వ ×ు× కళాశాల హిందూపురం సహకారం తో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా హిందూపురం నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 11 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా కు సుమారు 186 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 88 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగింది . ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే సమన్వయకర్త శ్రీ వీరయ్య మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని కొత్త కంపెనీలు వస్తున్నాయని, యువతి, యువకులు వాటికి తగిన నైపుణ్యాలు నేర్చుకొని , ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా హిందూపురం శాసనసభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం నియోజకవర్గం లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, రానున్న రోజుల్లో యువతీ యువకుల విద్యార్హత ఆధారంగా మరిన్ని కంపెనీలు తీసుకువస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీ రమేష్ , మండల కన్వీనర్ వెంకటేష్, కృషి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి పరిమళ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్ మరియు కళాశాల సిబ్బంది హాజరయ్యారు.

## అన్నా క్యాంటీన్లు, తాగునీరు, పారిశుద్ధ్య సేవలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

### - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 6:

ఘన వ్యర్థాల నిర్వహణ సంబంధించి పలు మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల పురోగతిపై మునిసిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుండి 85% పైగా సానుకూల స్పందన రావడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.మడకశిర (100%), హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి (100%) స్థానాల్లో ఉత్తమ సేవలు అందుతుండగా, పుట్టపర్తి,ఏనుములపల్లి లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రవర్తన మరియు నిర్ణీత వేళలకు క్యాంటీన్లు తెరవడంపై ఏకాగ్రత చూపాలని స్పష్టం చేశారు.పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నాణ్యత సగటున 66.72% ఉందన్నారు. ధర్మవరం (77.78%) లో మెరుగ్గా ఉన్నప్పటికీ, మడకశిర (35%), పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో నీటి నాణ్యత, సరఫరా వేళలపై వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మునిసిపల్ ఇంజనీర్లను ఆదేశించారు.పబ్లిక్ హెల్త్ వర్కర్లు ప్రతిరోజూ ఇళ్ల నుండి చెత్తను సేకరించే ప్రక్రియ జిల్లాలో 62% సానుకూలంగా ఉంది. హిందూపూర్ (67.87%), పెనుకొండ (61.25%) ప్రాంతాల్లో మెరుగ్గా పనిచేస్తుండగా, మిగిలిన ప్రాంతాల్లో వంద శాతం సాధించాలని పేర్కొన్నారు.పరిసరాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగించడం మరియు మురికికాల్వల పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రధాన వీధులు, కాలనీలలో వీధిదీపాల నిర్వహణపై కొన్ని ప్రాంతాలలో (సాయినగర్, జండవేపమాను, కుటగుళ్ళ మొదలైనవి) ప్రతికూల స్పందన ఎక్కువ ఉందన్నారు.వెలగని వీధి దీపాలను గుర్తించి, తక్షణమే కొత్త బల్బులు లేదా ాజుణ లు అమర్చి సమస్యను 24-48 గంటల్లో పరిష్కరించాలని విద్యుత్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

## గాండ్లపెంట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్




గాండ్లపెంట, కదిలించే వార్త, ఆగస్టు ,6:గాండ్లపెంట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్ గారు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయ ప్రాంగణాన్ని, వివిధ విభాగాల రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు.భూ సమస్యలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ అప్లికేషన్లు, మరియు ఇతర రెవెన్యూ సేవల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్లో ఉంచకుండా, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులకు అనవసర విలంబన లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి సేవలు అందించాలని అధికారులను సూచించారు."ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్క పౌరుడికి సులభంగా, పారదర్శకంగా అందడమే ధ్యేయం. ప్రజల సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు అంకితభావంతో పనిచేయాలి."ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలావతి, తహసీల్దార్ నరసింహులు, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ -- గ్రామీణ్ ఉపాధి హామీ (VB-G RAM G), పశుసంవర్ధక శాఖ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 06:శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులతో వికసిత్ భారత్ -- గ్రామీణ్ ఉపాధి హామీ పథకం (ఎడీ-+ =ూవీ +), ఉద్యానవన తోటల పెంపకం మరియు పశుసంవర్ధక శాఖ పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలు మరియు పురోగతిపై అధికారులకు కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.శ్రీ సత్యసాయి జిల్లాలో ఇప్పటివరకు 26,615 మంది వేతనదారులు పని నివేదించారని, జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో సగటు దినసరి వేతనం రూ. 286.19 (91.73%) సాధించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అన్ని మండలాల్లో నిర్దేశిత లక్ష్యాలను 100% పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కదిరి, నల్లచెరువు, ఓబులదేవరచెరువు, రొద్దం వంటి వెనుకబడిన మండలాల్లో ఉపాధి హామీ పనుల పురోగతిని తక్షణమే పెంచాలని ఆదేశించారు.జిల్లాలో మొత్తం 7,500 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 4,461 ఎకరాలు గుర్తించి, 4,003 ఎకరాలకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది.ఇప్పటివరకు 1,540 ఎకరాల్లో గుంతల తవ్వకం మరియు 226.78 ఎకరాల్లో మొక్కల నాటే ప్రక్రియ పూర్తయ్యాయి.వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ మొక్కలు నాటే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యగా సముదాయ పశుగ్రాస పెంపకానికి చెరువు గర్భాలు, ప్రభుత్వ స్థలాలను వినియోగించుకోవాలని సూచించారుణఔహీూ జశీఅజవతీస్త్రవఅఎవ ద్వారా దాదాపు 200 ఎకరాల చెరువు గర్భాల ల్యాండ్స్ సముదాయ పశుగ్రాస పెంపకానికి గుర్తించడమైనది.పాడి రైతులకు ఉచితంగా 30 ఎంటిల పశుగ్రాస విత్తనాలు అందించాలని, అలాగే 50% సబ్సిడీపై 800 ఎంటిల పశువుల దాణా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.ప్రతి గ్రామంలో నీటి తొట్లు నిరంతరం పనిచేసేలా =ఔూ మరియు ూ= శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో డిడబ్ల్యుఎంఏ పిడి విజయ ప్రసాద్,పశుసంవర్ధక శాఖ జెడి బ్రహ్మవేద పాల్గొన్నారు.

## ఆగస్టు 9 నుండి 17 వరకు జిల్లావ్యాప్తంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాలు

### -జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 6:

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా -- 2026" కార్యక్రమాన్ని, అలాగే "వందే మాతరం" గీతం ఆవిర్భావానికి 150 సంవత్సరాల సంబరాలను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లాలో ఆగస్టు 9 నుండి 17 వరకు విస్తృత స్థాయిలో దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో పాటు ప్రజల్లో దేశభక్తి, జాతీయ ఐక్యత, జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లాలో తిరంగా ర్యాలీలు, బైక్, సైకిల్, ఈ-బైక్ ర్యాలీలు, దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, వందే మాతరం సామూహిక గానం, "సెల్ఫీ విత్ తిరంగా" ప్రచారం, తిరంగా ప్రదర్శనలు, ప్రభుత్వ భవనాలకు త్రివర్ణ విద్యుత్ దీపాలంకరణ, భారీ రంగవల్లుల కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ పతాకాల లభ్యత కోసం స్వయం సహాయక సంఘాలు, స్థానిక తయారీదారుల ద్వారా ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 14న "విభజన భీభత్స స్మృతి దినం (Partition Horrors Remembrance Day)" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ ప్రదర్శనలు, అవగా హన కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక సమా వేశాలు, డాక్యు మెంటరీ ప్రదర్శనలు, ఉపన్యాసాలు, చర్చా కార్యక్ర మాలు మరియు రెండు నిమిషాల మౌన నివాళి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థ లు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛ ంద సంస్థలు సమన్వయంతో కార్యక్ర మాలను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ తమ ఇళ్లపై జాతీ య పతాకాన్ని ఎగురవేసి, నిర్వహించే కార్యక్ర మాల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

